క్లుప్తంగా

నేటి నుంచి భైరవపట్నం గ్రామ రైల్వేగేటు మూసివేత

కైకలూరు: రైలు పట్టాలు మరమ్మతుల నిమిత్తం మండవల్లి మండలం భైరవపట్నం ప్రధాన రహదారి నుంచి గ్రామానికి చేరే ఎల్‌సీ గేటు–77ను బుధవారం ఉదయం 7 నుంచి ఆదివారం రాత్రి 7 గంటల వరకు మూసివేస్తున్నట్లు రైల్వేశాఖ సీనియర్ సెక్షన్ ఇంజినీర్ ఎం.శివప్రసాద్ మంగళవారం తెలిపారు. ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు.

అనివేటి మండప నిర్మాణ పనుల పరిశీలన



కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానం వద్ద ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న అనివేటి మండప నిర్మాణ పనులను ఎమ్మెల్యే డీఎన్నార్ కుమారుడు దూలం ఫణి శ్యామ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. సమీప జిల్లాల్లో అతి పెద్ద అనివేటి మండపాన్ని దాతల విరాళాలతో నిర్మిస్తున్నామని శ్యామ్‌కుమార్ తెలిపారు. 80 శాతం నిర్మాణం పూర్తయ్యిందన్నారు. మండపం వద్ద స్తంభాలకు వివిధ దేవతా విగ్రహాల పనులు నిర్వహిస్తున్నారని, నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ కందుల వేణుగోపాలరావు, సర్పంచ్ జయమంగళ కాసులు, ఉప సర్పంచ్ మేడిశెట్టి మహేష్, కాంట్రాక్టర్ కన్నా సాంబశివరావు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు తాళాలు అందజేత



గుడివాడటౌన్: అర్హులైన ప్రతి ఒక్కరికీ టిడ్కో గృహాల పంపిణీ పూర్తి చేస్తున్నామని వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. స్థానిక కైకాల సత్యనారాయణ కళామందిరంలో 2, 7, 14, 18, 19, 22 వార్డులకు చెందిన 455 మంది లబ్ధిదారులకు మంగళవారం ఇళ్ల తాళాలు పంపిణీ చేశారు. విడతల వారీగా లబ్ధిదారులకు తాళాలు పంపిణీ చేస్తున్నామని ఇప్పటికీ సుమారు 4 వేల మంది పైబడి లబ్ధిదారులకు పూర్తి అంతర్గత సౌకర్యాలతో ఇళ్లను అందజేశామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జ్యోతుల సత్యవేణి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంవీ నారాయణరెడ్డి, నాయకులు వెంపల అప్పారావు, పల్లపోతు శ్రీను, అల్లం రామ్మోహనరావు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య యువజన సంఘ నేతలకు సన్మానం



పామర్రు: పద్మశ్రీ ఘంటసాల ఎన్టీఆర్ కళాపీఠం వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య యువజన సంఘ నేతలకు మంగళవారం స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఘంటసాల కళాపీఠం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కళాపీఠం అధ్యక్షుడు కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో తొలిసారిగా 31 అడుగుల మట్టి వినాయకస్వామి విగ్రహం ఏర్పాటు చేసి 21 రోజులు విశేష పూజలను నిర్వహించిన సందర్భంగా కమిటీసభ్యులను సన్మానించామన్నారు. సంఘ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శ్రీనివాసరావు, కోశాధికారి అప్పల రామారావులను సత్కరించారు. కళాపీఠం గౌరవ అధ్యక్షుడు బొగ్గరపు జాలయ్య, గౌరవ సలహాదారులు మహాదేవ్ రాజు, గురుస్వాములు బి.సాయిబాబు, బి.శ్రీనివాస్, చిన్నం ఆదినారాయణమూర్తి, మానేపల్లి రఘురాం పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు

- ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ వెంకటరమణ
- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు విశేష స్పందన



వైద్య శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ



బిళ్లపాడులో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్, పర్యవేక్షిస్తున్న ప్రజాప్రతినిధులు

ముదినేపల్లిరూరల్: పేదలందరికీ కార్పొరేట్ వైద్య సేవలు అందించాలనే ధ్యేయంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ముదినేపల్లి మండలం బొమ్మినంపాడులో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం వారు ప్రారంభించారు. పేదలకు వైద్య సేవలు ఆర్థికంగా భారం కాకూడదనే ధ్యేయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ముందుచూపుతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని చెప్పారు. శిబిరంలో వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, నాయకులు మోట్రు ఏసుబాబు, సయ్యపురాజు గుర్రాజు, కోమటి విష్ణువర్ధన్, శీలం రామకృష్ణ, రెడ్డి సతీష్‌బాబు, కరేటి గోవిందరాజులు, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి అరుణకుమారి, సొసైటీ అధ్యక్షుడు యర్రా శ్రీను, తహసీల్దార్ కె.శ్రీనివాస్, ఈవోపీఆర్డీ లక్ష్మీనారాయణ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదవాడికి రక్ష.. జగనన్న సురక్ష

కలిదిండి: ప్రతి పేదవాడి ఆరోగ్యానికి రక్షగా జగనన్న ఆరోగ్య సురక్ష నిలుస్తుందని ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. భాస్కరరావుపేట జెడ్పీ హైస్కూల్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే బాధ్యతగా వైద్య చరిత్రలో విప్లవాత్మక మార్పులు తీసుకోచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ అయినాల బ్రహ్మాజీ, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, వైస్ ఎంపీపీలు కూసంపూడి కనక దుర్గారాణి, కట్టా నాగలక్ష్మి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు గద్దె ఆనంద్‌కుమార్, ఎంపీటీసీ సేవ్వాకుల పద్మ, సర్పంచులు మసీముక్కుల మారుతీప్రసన్న, సాన మీనా సరస్వతి, ద్రోణాద్రి నాగలక్ష్మి, బత్తిన ఉమామహేశ్వరరావు, వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటపాక సచివాలయంలో..

కైకలూరు: ఆటపాక సచివాలయంలో జగనన్న ఆరగ్యో సురక్ష శిబిరాన్ని ఎంపీపీ అడవి మంగళవారం ప్రారంభించారు. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న శిబిరాలకు అన్ని చోట్లా ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ పట్టపు బాలమ్మ, సర్పంచ్ తలారి మణి, వైస్ సర్పంచ్ బావిశెట్టి నాగేశ్వరరావు, వైద్యులు శంకర్, అన్నపూర్ణ, కిరణ్‌కుమార్, సుస్మిత, సాయి, గ్రామ పెద్దలు రఫాయిల్, తలారి జాన్, కూనవరపు సతీష్, కిరణ్, పెద్దిరాజు, చంద్రయ్య పాల్గొన్నారు.

కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

గుడివాడరూరల్: పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని గుడివాడ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మట్టా నాగమణి పేర్కొన్నారు. మండల పరిధిలోని బిళ్లపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ గద్దే పుష్పరాణి, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్‌పర్సన్, ఎంపీపీలు మాట్లాడుతూ.. వైద్య శిబిరంలో 7 రకాల వైద్య పరీక్షలు చేయడంతో పాటు 118 రకాల మందులను అందజేస్తున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమానికి నిరంతరం పాటు పడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గొళ్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్‌లు మాట్లాడుతూ.. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మోటూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. శిబిరంలో 280 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, పంచాయతీరాజ్ ఏఈ సూరిబాబు, మార్కెట్ యార్డు డైరెక్టర్ చుక్కా నాగలక్ష్మి, మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, వ్యవసాయ సలహా సంఘ కమిటీ సభ్యుడు జోగి సోములు, బిళ్లపాడు సచివాలయ కమిటీ కన్వీనర్ వి.చిట్టిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు సింగవరపు ఝాన్సీరాణి, నూజెళ్ల సర్పంచ్ పఠాన్‌గౌసుల్లా, నాయకులు కర్రే నాని, సింగవరపు సుబ్బారావు, వైద్యులు, సచివాలయ ఉద్యోగులు, వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నందివాడలో ముగిసిన శిబిరాలు

గుడివాడటౌన్(నందివాడ): నందివాడ మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని మండల తహసీల్దార్ వి.భవన్నారాయణ తెలిపారు. మంగళవారం మండలంలోని ఇలపర్రు పంచాయితీ లక్ష్మీనరసింహాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 702 మందికి వైద్యపరీక్షలు నిర్వహించామన్నారు. మండలంలోని 10 గ్రామాల్లో శిబిరాలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఎంపీడీవో వీఎస్ నాగేశ్వరరావు, ఈవోపీఆర్డీ జి.శ్రీనివాసరావు, ఎంపీపీ పెయ్యల ఆదాం, సర్పంచ్ నత్తా మరియమ్మ, ఎంపీటీసీ బి.రంగమ్మ, వైద్యులు ఎం.జీవన్‌కుమార్, ఎం.సంఘమిత్ర, శివనాగిరెడ్డి, పావనిశ్రీ, కార్తీక్, సంజీవ్, నాయకులు రంగారావు, రోమేశ్వరరావు, నాగూర్‌బాబు, చంద్రశేఖర్, ధనుంజయ, మిల్కిరాజు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఆరోగ్యం అందించడమే లక్ష్యం

కురుమద్దాలి(పామర్రు): ఇంటింటికీ ఆరోగ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. మండల పరిధి కురుమద్దాలి గ్రామసచివాలయం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. అనంతరం మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఏ రమాదేవి, గ్రామ సర్పంచ్ జి.విజయభారతి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, ఆర్బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, కనుమూరు పీహెచ్‌సీ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బొద్దపాడులో 531 మందికి పరీక్షలు

తోట్లవల్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి సూచించారు. మండలంలోని బొద్దపాడు ఎంపీయూపీ పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మంగళవారం జరిగింది. డాక్టర్ సాయిప్రసన్న ఆధ్వర్యంలో వైద్య బృందం 531 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేసింది. డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు ద్వారా 125 మంది వృద్ధులకు ఆరోగ్య సిబ్బంది కంటి పరీక్షలను నిర్వహించారు. ఎంపీడీవో తుంగల స్వర్ణలత, తహసీల్దార్ కుసుమకుమారి, సర్పంచ్ మూడే శివశంకర్, ఎంపీటీసీ సభ్యురాలు దారం రోజారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు సన్నాల నాగేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి అంజనాదేవి, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మొవ్వలో 900 మందికి పరీక్షలు

మొవ్వ: రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మొవ్వ మండల సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు పేర్కొన్నారు. మండల కేంద్రం మొవ్వ గ్రామంలోని మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా 900మంది వైద్యసేవలు అందుకున్నారు. గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు ఎం.వేదరాజ్, సాయికిరణ్, జే ఫణిశంకర్, నిహారిక, ఆప్తాలజిస్ట్ అభిషేక్‌లు పాల్గొని పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో సుధాప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి సోమేశ్వరరావు పర్యవేక్షించగా సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది సహకరించారు.

అలీనఖీపాలెంలో 524 మందికి పరీక్షలు

పమిడిముక్కల: అలీనఖీపాలెం ఉర్దూ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కొంతి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. వైద్యులు బాలాజీ, సైరా కటూన్, చంద్రశేఖర్ 524 మంది రోగులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఎంపీడీవో విఠల్‌పాల్, కార్యదర్శి రమణ, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎంపీటీసీ మీర్జా సజ్జాద్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, కో ఆప్షన్ సభ్యుడు మీర్జా దియానత్ అలీ, మండల సచివాలయ కన్వీనర్ పరసా జగన్, నాయకులు మారపాక మహేష్, మీర్జా కుమేల్‌అలీ, మున్నూర్ హుస్సేన్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అందరికీ ఆరోగ్యం

మండవల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అందరికీ ఆరోగ్యం సమకూరుతుందని ఎమ్మెల్యే డీఎన్నార్ పేర్కొన్నారు. మండవల్లి మండలం పులపర్రులో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరంలో ఎమ్మెల్యే డీఎన్నార్ పాల్గొని మాట్లాడారు. ప్రజలకు 14 రకాల వైద్య పరీక్షలతో పాటు, 172 రకాల మందులను అందుబాటులోకి తెచ్చి ఉచితంగా అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ జగనన్న సురక్ష శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, వైఎస్సార్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బలే నాగరాజు, సర్పంచ్ వేంద్ర నాగరాజు, ఎంపీటీసీ దారం రమేష్, అంబటి సుబ్రహ్మణ్యం, మెండా సురేష్, మోరు వెంకటేశ్వరరావు, వైద్యులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



కురుమద్దాలిలో మెడికల్ కిట్‌ను అందజేస్తున్న ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్

మెరుగైన వైద్య సేవలు అందించాలి




గుడివాడలో వైద్య సేవల వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో పద్మావతి

గుడివాడటౌన్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను మంగళవారం పట్టణంలోని 33, 34 వార్డుల్లో నిర్వహించారు. ఆర్డీవో పి.పద్మావతి, మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ పర్యవేక్షించారు. అన్ని రకాల వైద్య నిపుణులు ఈ శిబిరంలో అందుబాటులో ఉన్నారని, వైద్య సేవలను ప్రజలు వినియోగించుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని ఆర్డీఓ పి.పద్మావతి కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంవీ నారాయణరెడ్డి, నయనవరపు శేషుబాబు, గగారిన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి నమోస్తుతే



తటివర్రు రోడ్డులో కాశీఅన్నపూర్ణాదేవిగా దర్శనం



గౌరీశంకరస్వామి వారి దేవస్థానంలో..



గజలక్ష్మీదేవిగా కొండలమ్మ



పామర్రులో కాశీ అన్నపూర్ణాదేవిగా



తోట్లవల్లూరులో గాయత్రీదేవి అలంకరణలో..



పమిడిముక్కలలో అన్నపూర్ణాదేవిగా..



వెంట్రప్రగడలో లలితాత్రిపురసుందరీదేవిగా..



కోరుకొల్లులో లలితా త్రిపురసుందరీదేవిగా..



గోనెపాడులో కాశీ అన్నపూర్ణాదేవిగా..



అమృతేశ్వరస్వామి ఆలయంలో..

గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా మూడో రోజైన మంగళవారం అమ్మ వార్లు అన్నపూర్ణాదేవి, గజలక్ష్మీదేవి, లలితాత్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాల్లో నిర్వహించిన విశేష పూజలు, హోమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు పర్యవేక్షించారు. - గుడివాడటౌన్/పామర్రు/కైకలూరు



మొవ్వలో అమ్మ వారిని దర్శించుకున్న భక్తులు

బిళ్లపాడులో అంగన్‌వాడీ భవనం ప్రారంభం



నూతన అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ప్రజాప్రతినిధులు, అధికారులు

గుడివాడరూరల్: చిన్నారులు, గర్భిణులు, బాలింతలతో పాటు అన్ని వర్గాల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని గుడివాడ మార్కెట్ యార్డు కమిటీ చైర్‌పర్సన్ మట్టా నాగమణి పేర్కొన్నారు. మండల పరిధిలోని బిళ్లపాడు గ్రామంలో రూ.12 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఎంపీపీ గద్దే పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గొళ్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్‌లతో కలిసి మంగళవారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్‌పర్సన్, ఎంపీపీలు మాట్లాడుతూ.. సొంత భవనంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహించడం వల్ల చిన్నారులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు వీలు ఉంటుందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గొళ్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ భవనాన్ని సుందరంగా నిర్మించడం అభినందనీయమన్నారు. అనంతరం లయన్స్‌క్లబ్ ప్రగతి ఆధ్వర్యంలో జిల్లా లయన్స్ నేత ఉపద్రష్ట రాంబాబు నాగమణిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఐసీడీఎస్ సీడీపీవో విజయఫ్లోరెన్స్, మార్కెట్ యార్డు డైరెక్టర్ చుక్కా నాగలక్ష్మి, మండల సచివాలయ కన్వీనర్ కారే జోసఫ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.అరుణకుమారి, పంచాయతీ కార్యదర్శి జనార్దనరావు, అంగన్‌వాడీ కార్యకర్త, సచివాలయ ఉద్యోగులు, నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

భూసర్వే పారదర్శకంగా చేపట్టాలి

గుడివాడ టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన అనంతరం అసైన్డ్ భూములు పేదలకే ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చడంలో భాగంగా అమలు చేస్తున్న భూముల సర్వే పారదర్శకంగా చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు ఆర్సీపీ రెడ్డి కోరారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సర్వేలో లోటుపాట్లు సరిచేయడంతో పాటు పేదలకు చెందిన అసైన్డ్ భూములు వారికే దక్కేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సంఘం నాయకులు బి.మరియదాసు, ఎం.అనిత తదితరులు పాల్గొన్నారు.

'సీఎం వైఎస్ జగనే మళ్లీ కావాలి'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్, చిత్రంలో ఎమ్మెల్సీ వెంకటరమణ, నాయకులు

మండవల్లి: అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలను, వైద్య సేవలను ఇంటి వద్దే అందిస్తోన్న సీఎం జగనే మళ్లీ కావాలని ప్రజలు చెప్పడం నూటికి నూరుపాళ్లు కరెక్టేనని ఎమ్మెల్యే డీఎన్నార్ పేర్కొన్నారు. ఏలూరు రోడ్డులోని సీఎన్నార్ గార్డెన్స్‌లో మండవల్లి మండలంలోని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, పార్టీ నాయకులకు మంగళవారం సాయంత్రం మండల స్థాయి శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలిసి ఎమ్మెల్యే డీఎన్నార్ పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం ద్వారా జగనన్న చేసే అభివృద్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. కుటుంబానికి మంచి జరిగిందంటేనే ఆశీర్వదించండి అంటూ అనేక సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఏకైక నాయకుడు జగనన్న అని కొనియాడారు. జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, వైస్ ఎంపీపీ అగస్తీ ఆదివిష్ణు, పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, బీసీ నాయకులు చేబోయిన వీర్రాజు, వైఎస్సార్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బలే నాగరాజు, మండవల్లి మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ కృషి

కలిదిండి: రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎల్లప్పుడూ కృషి చేస్తారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలో భాస్కరరావుపేటలో రూ.24 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ మంగళవారం ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ అయినాల బ్రహ్మాజీ, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, వైస్ ఎంపీపీలు కూసంపూడి కనక దుర్గారాణి, కట్టా నాగలక్ష్మి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు, ఎంపీటీసీ సేవ్వాకుల పద్మ, సర్పంచ్‌లు గద్దె ఆనంద్‌కుమార్, మసీముక్కుల మారుతి ప్రసన్న, సాన మీనా సరస్వతి, ద్రోణాద్రి నాగలక్ష్మి, బత్తిన ఉమామహేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.